# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

ఆదివారం 23, నవంబర్ 2025




## నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నితికా పంత్

**ఆసిఫాబాద్, నవంబర్ 22, ప్రభాతవార్త**

కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నూతన ఎస్పీ నితికా పంత్ శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, అనంతరం ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఎస్పీకి ఘన స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛాలు అందజేశారు. గతంలో సంగారెడ్డి ఏఎస్పీగా, మేడ్చల్ డిసిపిగా, హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డీసీపీగా, ఆదిలాబాద్ బెటాలియన్ కమాండెంట్‌గా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని పేర్కొన్నారు. సామాన్య ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్టపరంగా పరిష్కరించడం పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు. నిషేధిత మత్తు పదార్థాలు, అక్రమ కార్యకలాపాలు, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. బాలికలు మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు.




## డబ్బుల కోసం కన్న కొడుకుపై గొడ్డలితో దాడి

* కోడలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు
* తండ్రి శంకర్ నాయక్ అరెస్ట్

**తాండూర్, నవంబర్ 22, ప్రభాతవార్త**

తన అవసరాలకు కొడుకు డబ్బులు ఇవ్వటం లేదని కక్ష పెంచుకున్న తండ్రి కన్న కొడుకు పై గొడ్డలి తో దాడి చేసిన సంఘటన శుక్రవారం రాత్రి రెబ్బెన మండల కేంద్రంలో చోటు చేసుకుంది...రెబ్బెన ఎస్సై వెంకటకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన అజ్మీరా కిషన్ రెబ్బెన గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ గా పని చేస్తున్నాడు. కిషన్ జీతంలో నుండి కొన్ని డబ్బులు తనకి ఇవ్వాలని కొన్ని రోజులుగా కిషన్ తండ్రి శంకర్ నాయక్ కొడుకుతో గొడవ పడుతూ వేధిస్తున్నాడు. శంకర్ నాయక్ తన కొడుకుతో పాటు కోడలు సోనియాను పలుమార్లు దుర్భశలాడుతూ కొట్టాడు. ప్రతినెల కొడుకు డబ్బులు ఇవ్వడం లేదని కక్ష పెట్టుకున్న శంకర్ నాయక్ శుక్రవారం రాత్రి కిషన్ భోజనం చేస్తున్న సమయంలో నా ఆస్తి లో నుండి ఒక రూపాయి కూడా ఇవ్వను అంటూ గొడవకు దిగాడు. కిషన్ తల్లి సావిత్రి బాయి కలగ మిగతా 2లో..

## ప్రతి పేదవారికి ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం

* ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్

**ఆసిఫాబాద్, నవంబర్ 22, ప్రభాతవార్త :**



ప్రతి పేదవాడికి ఇల్లు ఇవ్వడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో ఆసిఫాబాద్ ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన మండలంలోని పివిటిజి లబ్ధిదారులకు పీఎం జన్మన్ కింద నిర్వహించిన ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయనకు జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ ప్రస్తుత విడతలో ఇండ్లు రాని వారికి కూడా భవిష్యత్తులో అందించడం జరుగుతుందన్నారు. పివిటిజిల అభివృద్ధి కోసం వారి గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో ఇప్పటికే మల్టీపర్పస్ సెంటర్లను ఏర్పాటు చేశామని వివరించారు. వీటిలో అంగన్వాడి, హెల్త్ సెంటర్, కమ్యూనిటీ హాల్, లైబ్రరీ లాంటి సేవలన్నీ ఒకే చోట లభిస్తున్నాయన్నారు. పేద గిరిజనులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ జిల్లాలో 2169 ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. వీటిలో అత్యధికంగా ఆసిఫాబాద్, తిర్యాని మండలాల్లో మంజూరైనట్లు వివరించారు. ఇండ్ల నిర్మాణాలలో ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. ఇండ్ల నిర్మాణానికి కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వాలు అందిస్తున్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవలక్ష్మి మాట్లాడుతూ మండలంలో 543 ప్రతిపాదనలు పంపించామని 449 మంజూరయ్యాయని మిగతావి కూడా మంజూరు చేయించడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలలో దళారులను నమ్మి మోసపోకూడదని ఎవరికి వారుగా ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. అప్పుడే వాటి నాణ్యత ప్రమాణాలు బాగుంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మీనారాయణ, హౌసింగ్ పిడి ప్రకాష్, డిఈ వేణుగోపాల్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, మాజీ జెడ్పిటిసి నాగేశ్వరరావు, మాజీ

## ముస్తాబైన ఈస్గాం శివమల్లన్న స్వామి దేవాలయం

* నేటి నుంచి షష్టి బోనాలు ప్రారంభం * తరలిరానున్న వేలాది భక్తులు * ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటి



**కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 22, ప్రభాతవార్త**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన కాగజ్‌నగర్ మండలంలోని ఈస్గాం శివమల్లన్న స్వామి ఆలయంలో ఆదివారం నుండి షష్టిబోనాలు ప్రారంభం కానున్నాయి. బోనాల జాతరకు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండే కాకుండా మంచిర్యాల జిల్లాలోని ఆయా ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలిరానున్నందున ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవాలయ కార్యనిర్వహణ మిగతా 2లో..

## పేదలకు ఉచిత వైద్యం అందించడమే లక్ష్యం

✧ సిర్పూర్ పేపర్ మిల్లు జీఎం గిరి ✧ కోయవాగులో ఉచిత వైద్య శిబిరం

**కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 22, ప్రభాతవార్త :**



పేదలకు ఉచిత వైద్యం అందించడమే లక్ష్యమని సిర్పూర్ పేపర్ మిల్లు జనరల్ మేనేజర్ గిరి (హెచ్‌ఆర్,ఐఆర్) అన్నారు. శనివారం సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి (సిఎస్‌ఆర్) సేవా కార్యక్రమాల్లో భాగంగా స్పర్ష సోషల్ ఫౌండేషన్ సహకారంతో మిగతా 2లో..

## డబ్బుల కోసం
# కన్న కొడుకుపై గొడ్డలితో దాడి

(మొదటిపేజీ తరువాయి)

చేసుకుని వరించిన వినకుండా తీవ్ర కోపోద్రుడైన శంకర్ నాయక్ ఇంట్లో నుండి గొడ్డలి తీసుకువచ్చి కిషన్ మెడ పై దాడి చేయగా తీవ్ర గాయాలయ్యాయి. కిషన్ భార్య, తల్లి కేకలు వేయడంతో చుట్టూ పక్కల వాళ్ళు వచ్చి కిషన్ ను చికిత్స నిమిత్తం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. బాధితుడి భార్య సోనియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శనివారం శంకర్ నాయక్ ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు.

## పేదలకు ఉచిత వైద్యం అందించడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

కాగజ్‌నగర్ మండలంలోని కోయవాగు గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సిర్పూర్ పేపర్ మిల్లు సీఎస్ఓ సతీష్ సింగ్‌తో కలిసి జీఎం గిరి సందర్శించి వైద్య శిరానికి వచ్చిన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఎస్పీయం డాక్టర్ శశిధర్ రెడ్డి, వైద్య సిబ్బంది 186 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీయం జనరల్ మేనేజర్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల నిరుపేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో సిర్పూర్ పేపర్ మిల్లు స్వర్ప స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, వైద్య శిబిరాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ పేపర్ మిల్లు వైద్యులు శశిధర్ రెడ్డి, సిఎస్ఆర్ మేనేజర్ రేవతి, సభ్యులు సుశీల, పేపర్ మిల్లు వైద్య సిబ్బంది తన్నీరు విజయ్‌కుమార్, ఆర్ సుధీర్, సిస్టర్ శ్రీవాణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి కుమ్మరి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## భరోసా ఆధ్వర్యంలో చట్టాలపై విద్యార్థులకు అవగాహన

కాగజ్‌నగర్, నవంబర్ 22, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలో కస్తూరిబా పాఠశాల, జడ్పీహెచ్ఎస్ పాఠశాల, బాలభారతి పాఠశాలలో బాలబాలికలకు భరోసా ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా భరోసా టీం ఇంచార్జ్ మహిళా ఎస్ఐ తిరుమల మాట్లాడుతూ బాల బాలికలకు భరోసా సెంటర్లు ఏ విధంగా సహాయ పడతాయి వివరించారు. అత్యాచార బాధితులకు భరోసా సెంటర్ అండగా ఉంటుందని, భరోసా సెంటర్లో బాధితులకు లభించే సేవల గురించి వివరించారు. భరోసా లీగల్ కౌన్సిలర్ మాట్లాడుతూ బాలికలకు సేఫ్ టచ్, ఆన్ సేఫ్ టచ్ టచ్, ఫోక్సో చట్టం, పోక్సో చట్టం ప్రకారం అమలులో ఉన్న శిక్షలు, బాల్య వివాహ నిరోధక చట్టం గురించి ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్య ద్వారానే సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని వివరించారు. బాలికలకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో ఎలా ముందుకు వెళ్లాలో, ప్రస్తుత సమాజంలో ఉన్న పరిస్థితులను గురించి అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్స్ ద్వారా ఉండే లాభాలు, నష్టాల గురించి తెలిపారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలని, జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీం, భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని, భరోసా నెంబర్ 8712670561 తెలిపారు. ఈ



అవగాహన కల్పిస్తున్న భరోసా టీం సభ్యులు

# ముస్తాబైన ఈస్గాం శివమల్లన్న స్వామి దేవాలయం

(మొదటిపేజీ తరువాయి)

అధికారి వేణుగోపాల్ గుప్తా, ఆలయ ఉత్సవ కమిటి చైర్మన్ మైలారపు మురళీధర్ తెలిపారు. షష్టిబోనాల సందర్భంగా ఆలయ ఆవరణలో శనివారం ట్రాక్టర్‌తో పిచ్చిమొక్కలు తొలగించి చదును చేయించడం జరిగిందని వారు తెలిపారు.

**నాలుగు బుధ, నాలుగు ఆదివారాల పాటు షష్టిబోనాల నిర్వహణ..**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని ఈస్గాం గ్రామంలోని శ్రీ శివ మల్లన్న స్వామి దేవాలయములో ప్రతీ సంవత్సరం వరి పంట చేతికొచ్చిన తర్వాత షష్టిబోనాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో భక్తులు కుటుంబ సభ్యులతో తరలి వచ్చి ఆలయ ఆవరణలో బోనం వండి స్వామివారికి ప్రసాదంగా నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకోనున్నారఉ. నవంబర్ 23 ఆదివారం నుండి ప్రారంభమై 4 ఆదివారములు, (నవంబర్ నెలలో 23,30వ తేదీలో, డిసెంబర్ నెలలో 7, 14 తేదీలలో), 4 బుధవారాలు (నవంబర్ నెలలో 26, డిసెంబర్ నెలలో 3,10,17 తేదీలలో) బోనాల పండుగను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల ఆయా ప్రాంతాల నుండి ప్రతి బుధవారం సుమారు 6 వేల మంది వరకు అదే విధంగా ఆదివారంలో సుమారు 11వేల వరకు భక్తులు శివాలయానికి విచ్చేసి మొక్కులను చెల్లించుకోనున్నట్లు దేవాలయ కార్యనిర్వహనాధికారి వేణుగోపాల్ గుప్తా తెలిపారు. షష్టిబోనాల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఈస్గాం గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఆధ్వర్యంలో త్రాగునీరు, టెంట్లు, క్యూలైన్, తదితర సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. అరుణోదయ పాఠశాల విద్యార్థులు, ఈస్గాం శివమల్లన్న ఆలయ సేవా సమితి సభ్యులు భక్తులకు సేవలందించనున్నారు. తఅదే విధంగా భక్తుల కోసం ఈస్గాం పీహెచ్‌సి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

## ఎస్పీ డీఎస్పీ ఆధ్వర్యంలో కార్టర్ సెర్చ్

**- 30 అనుమానాస్పద బైకులు స్వాధీనం**

**- మద్యం అమ్ముతున్న ఒకరిపై కేసు నమోదు**

ఆదిలాబాద్, నవంబర్ 21, ప్రభాతవార్త:

ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలంలోని గిర్నూర్ గ్రామంలో శనివారం ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు ఆదిలాబాద్ ఏస్పీ డీఎస్పీ ఆధ్వర్యంలో కార్టర్ సెర్చ్ నిర్వహించారు. రొటీన్ చెక్‌లో భాగంగా అనుమానాస్పదంగా కనిపించిన 30 బైకులను స్వాధీనం చేసుకుని వాటి పత్రాలను పూర్తిగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న చలాన్లు క్లీయర్ చేయించారు. మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో భోథ్ సీఐ, బోథ్ ఎస్సై, బజార్‌హత్నూర్ ఎస్సై పాల్గొన్నారు.





## మందమర్రి ఏరియాలో డైరెక్టర్ తిరుమలరావు పర్యటన

మందమరి, నవంబర్ 22, ప్రభాతవార్త

మందమర్రి ఏరియాను డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమలరావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ డైరెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి జీఎం కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన డైరెక్టర్, విభాగాల వారీగా పనితీరును పరిశీలించి సూచనలు అందించారు. సమావేశం అనంతరం డైరెక్టర్ తిరుమలరావు కేకే ఓసీ పిఓబి ప్లాంట్, పిఓబి స్టోరేజ్ యార్డ్‌లను సందర్శించి అక్కడి పని విధానంపై సంబంధిత అధికారులతో చర్చించారు. అనంతరం మోడల్ స్కూల్ సమీపంలో ఉన్న 28 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను పరిశీలించారు. ప్లాంట్ కార్యకలాపాలు, ఉత్పత్తి సామర్థ్యం, నిర్వహణ అంశాలపై అధికారులు ఇచ్చిన వివరణలను సమీక్షించారు. ఈ సందర్భంగా విధినిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పనితీరును మెరుగుపరచడం, భద్రతా ప్రమాణాల అమలు వంటి అంశాలపై సంబంధిత శాఖాధికారులకు డైరెక్టర్ తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం జి. లలితేంద్ర ప్రసాద్, కేకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, ఏరియా ఇంజనీర్ (ఈ అండ్ ఎం) బాలాజీ భగవతి జా, ఎస్టిపిపి ఏజీఎం ఎస్. శ్రీనివాస్, కేకే ఓసీ మేనేజర్ రామరాజు, డీవైఎస్ఈ (ఈ అండ్ ఎం) నరేష్ తదితర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు

లక్షెట్టిపేట, నవంబర్ 22, ప్రభాతవార్త

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల లక్షెట్టిపేటలో చదువుతున్న విద్యార్థినిలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి అండర్ 17 విభాగంలో రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యారాలు కె.రమా కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల నవంబర్ 4వ తారీఖున ఇందిరా ప్రియదర్శిని స్టేడియం అదిలాబాదులో నిర్వహించిన జోనల్ స్థాయి కుస్తీ పోటీలలో లక్షెట్టిపేట గురుకుల విద్యార్థినులు జి భువనేశ్వరి, టీ అక్షర, సిహెచ్ హారిక, ఎం స్వర్ణలత, జి పావని, ఏ వర్షిత మంచి ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల నవంబర్ 23 నుండి 24వ తారీకు వరకు ఖాదర్ పహెల్వాన్ రెజ్లింగ్ క్లబ్ బాసర్గట్లో నిర్వహిస్తున్నారని పీఈటీలు డి. రమాదేవి, సిహెచ్ మమత ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.

## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**- మాజీ జడ్పీటీసీ ఆర్. సంతోష్ కుమార్**

వేమనపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త

మత్స్యకారుల సంక్షేమమే తెలంగాణ రాష్ట ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అని మాజీ జడ్పీటీసీ ఆర్. సంతోష్ కుమార్ అన్నారు. మండలంలోని నీల్వాయి ప్రాజెక్టులో శనివారం తెలంగాణ రాష్ట ప్రభుత్వం తరుపున మత్స్య శాఖ ఆధ్వర్యంలో సుమారు 9లక్షల 96వేల చేప పిల్లలని 100 శాతం రాయితీతో నీల్వాయి ప్రాజెక్టులో మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీతో కలిసి ప్రాజెక్టులో వదిలారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముల్కల్ల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ ఆకుల లింగా గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఒడిల రాజన్న, మాజీ సర్పంచులు గాలి మధు, తోకల రాంచందర్, ఇగురం జగన్, మోర్ల రమేష్, ఆవులమారి పున్నం, నాయకులు ఉప్పలపు సాయి కృష్ణ, చెన్నూరు పురుషోత్తం, కోడూరి దుర్గయ్య, మధుసూదన్, వినోద్ రెడ్డి, కూడుకల రాజారామ్, గంగపుత్ర సంఘం సభ్యులు, మంచర్ల వెంకటేష్, బల్లుపల్లి బాపు, గండ్ల రమేష్, ఆగేష్, తోకల ఒల్లేష్, చింతల బాపు, ఈర్ల మల్లయ్య, చింతల సంతోష్, తోకల శ్రీనివాస్, ఎల్లల శేఖర్, తోకల మధుకర్, పాల్గొన్నారు.

